రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 11 : రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. సుద్దపల్లిలో ఈనెల 8న నిర్వహించిన బాలికల, 9న ఆర్మూర్‌లో జరిగిన బాలుర జిల్లాస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో బూరుగు మైత్రి, గడ్డం సంధ్య, జక్కం పవన్, శివసృజన్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీడీ గంగామోహన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్మల్ జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం, ఎంఈవో శ్రీనివాస్.. ఉపాధ్యాయులతో కలిసి బుధవారం అభినందించారు.

ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థినులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రిక

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 11: ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న అజ్మీరా ఇందు, లకావత్ రాణి ఏషియన్ యూనివర్సిటీ మహిళా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రిక తెలిపారు. అక్టోబర్ 15నుంచి 19వ తేదీ వరకు తైవాన్‌లో నిర్వహించే ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీల్లో వారు భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు శాలువా కప్పి సన్మానించారు.

'ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పును ఉపసంహరించుకోవాలి'

పూలాంగ్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 11 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీల ఆధ్వర్యంలో ఈనెల 11న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు మద్దతుగా జిల్లా కేంద్రంలోని పూలాంగ్ వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు రాంచంద్రగైక్వాడ్, సక్కి విజయ్‌కుమార్, ఎడ్ల నాగరాజు మాట్లాడుతూ.. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీలను వర్గీకరించే అధికారాలను రాష్ట్రాలకు ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని, సుప్రీంకోర్టు తీర్పును ఖండిస్తున్నామని అన్నారు.

జ్వరాల బారిన పడిన నేపథ్యంలో..
అమ్రాద్ తండాలో వైద్యశిబిరం

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మాక్లూర్, సెప్టెంబర్ 11: మండలంలోని అమ్రాద్ తండాలో డెంగ్యూ కేసులు వెలుగుచూడడంతో కల్లెడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేశారు. తండాలో పలువురు జ్వరంతో బాధపడుతుండడంతో శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షించారు. తొమ్మిది మందికి జ్వరం ఉండడతో వారి రక్త నమూనాలను సేకరించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ వేశారు. ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి స్నేహ పరిస్థితులను పర్యవేక్షించారు. ఇంటి పరిసరాలు శుభ్రగాఉంచుకోవాలని డాక్టర్ ప్రకాశ్ సూచించారు. శిబిరంలో ఆరోగ్య విస్తరణాధికారి ప్రవీణ్ రెడ్డి, వైద్యసిబ్బంది సరిత, సూర్యకాంత్, ప్రభాకర్, కళ్యాణి, ప్రసాద్, నాగలక్ష్మి, శశిభూషణ్ పాల్గొన్నారు.

రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

దుండగులు ధ్వంసంచేసిన ట్రాన్స్‌ఫార్మర్

బోధన్ రూరల్, సెప్టెంబర్ 11: గుర్తు తెలియని దుండగులు రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసిన ఘటన బుధవారం వెలుగుచూసింది. బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ మండలంలోని పెంటకుర్దు, సాలూర మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల వద్ద 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని దుండగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. వాటిలోని రాగి తీగలను, ఆయిల్‌ను దోచుకెళ్లారు. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన రైతులు గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. బోధన్ రూరల్ ఏఈ కళ్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

కొండూర్ ఎత్తిపోతల పథకం మోటర్ల పరిశీలన

మోటర్లను పరిశీలిస్తున్న అధికారులు

సారంగాపూర్, సెప్టెంబర్ 11 : రూరల్ మండలంలోని కొండూర్ ఎత్తిపోతల పథకాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. పనిచేయని, చోరీకి గురైన మోటర్లను పరిశీలించారు. ఎస్టిమేషన్ వేసి, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని, త్వరలో మోటర్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

అయాచితం నటేశ్వరశర్మకు ఘననివాళి

నివాళులర్పిస్తున్న హరిదా రచయితల సంఘం ప్రతినిధులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 11 : జిల్లాకేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో కవి నటేశ్వర శర్మకు హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. మహాకవి, అవధాని, పండిత కవి డాక్టర్ నటేశ్వర శర్మ అని, ఆయన మృతితో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కవి, పండిత లోకం పెద్ద దిక్కును కోల్పోయిందని అన్నారు. హరిదా రచయితల సంఘం స్థాపన సమయంలో నటేశ్వర శర్మ చేసిన మార్గనిర్దేశాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నరాల సుధాకర్, పోతునూరి లక్ష్మణ్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, యాదగిరి, పంచరెడ్డి లక్ష్మణ్, శ్రీనివాస్, మల్లవరపు చిన్నయ్య, గుత్ప ప్రసాద్, కొయ్యాడ శంకర్, మీసాల శ్రీనివాస్‌రావు, కిరణ్, కొమిరిశెట్టి నాగరాజు, సిర్ప లింగం పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ఖలీల్‌వాడి/ శక్కర్‌నగర్, సెప్టెంబర్ 11 : పౌర్ణమి రోజున అరుణాచల గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశామని ఆర్ఎం జానీరెడ్డి, బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. బోధన్ డిపో నుంచి ఎస్ఎల్ బస్సు ఈనెల 16 న మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుందని పేర్కొన్నారు. కాణిపాకం, వెల్లూర్ గోల్డెన్ ఆలయ దర్శనం చేసుకొని, అరుణాచల గిరి ప్రదక్షిణకు ఈనెల 17న చేరుకుంటుందని, 18న తిరిగి బయల్దేరి జోగుళాంబ అమ్మవారి దర్శనం చేయించుకొని, బోధన్‌కు 19న తిరిగి వస్తుందని తెలిపారు. పెద్దలకు రూ.4,400, పిల్లలకు రూ.3,600గా ధర నిర్ణయించామనిపేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు సర్వీస్ నంబర్ 96660తో ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేయించుకోవాలని, మరిన్ని వివరాలకు 9951196134, 9985602789, 7382840367 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

గురుకుల పాఠశాలలో చేరేందుకు స్పాట్ కౌన్సెలింగ్

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 11: మండలంలోని ధర్మారంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలో 5 నుంచి 9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 12న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జోనల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోగా ఎస్సీ విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బోనాఫైడ్, మెమో జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ ప్రాతిపదికన అదే రోజున ప్రవేశాలు కల్పిస్తామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్బీఐ ఆధ్వర్యంలో నిర్వహించే క్విజ్ పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

- లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చౌహాన్

కంఠేశ్వర్, సెప్టెంబర్ 11 : రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసి 90 ఏండ్లు పూర్తయిన సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చౌహాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇద్దరు విద్యార్థులు ఒక గ్రూప్‌గా ఏర్పడి, ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నాలుగు దశల్లో క్విజ్ పోటీలు ఉంటాయని, మొదటి దశలో ఇంటి నుంచే విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. రెండు, మూడు, నాలుగు దశల్లో నిర్వహించే పోటీలకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు భారీగా నగదు బహుమతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను ఆర్బీఐ –హైదరాబాద్ వారు అందజేస్తారని, ఆసక్తి ఉన్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

వాణిజ్య

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్నదన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను నిరాశపరిచిందన్నారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికితీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి

క్యూసీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కేసీపీ సిమెంట్స్, హెచ్ఏఎల్, మిథాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్సిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణరావులు కూడా మాట్లాడారు.

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

న్యూఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 11: భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాలతోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేకపోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.

ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంటల్లో బ్యాటరీ చార్జింగ్ కానుండగా, 7.4 కిలోవాట్ల బ్యాటరీ 6.5 గంటల్లో, 50 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జర్ కేవలం 55 నిమిషాల్లో పూర్తిగా రీచార్జికానున్నది. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 400, టాటా పంచ్‌లకు పోటీగా ఈ మాడల్‌ను ప్రవేశపెట్టింది.

డిసెంబర్ 11 నుంచి 'భౌమా కొనెక్స్‌పో'

హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్‌తో కలిసి 'మెస్సె ముంచన్ ఇండియా' సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి 14 వరకు గ్రేటర్ నోయిడాలో 'భౌమా కొనెక్స్‌పో ఇండియా' జరుగుతున్నది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రితో ఈ కమిటీ భేటీ అయ్యింది. ఈ ఎక్స్‌పోలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన వెయ్యికి పైగా సంస్థలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారు. నిర్మాణ రంగ పరికరాలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్నారు.

అలోపెక్స్‌తో భారత్ బయోటెక్ జట్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 11: యాంటీ–మైక్రోబయాల్ వ్యాక్సిన్ ఏవీ0328 కోసం అలోపెక్స్ కంపెనీతో భారత్ బయోటెక్ జట్టు కట్టింది. భారత్‌తోపాటు ఇతర అల్పాదాయ, దిగువ మధ్యశ్రేణి ఆదాయ దేశాల్లో ఏవీ0328 అమ్మకాలు జరుగనున్నాయని సంస్థలు తెలిపాయి. 'అలోపెక్స్ సంస్థ సహకారంతో అవసరం ఉన్న దేశాల్లో ఏవీ0328 వ్యాక్సిన్‌ను తీసుకొస్తుండటం మాకు గర్వంగా ఉన్నది. వ్యాక్సినేషన్ ద్వారా యాంటీ–మైక్రోబయాల్ రెసిస్టెన్స్‌ను తగ్గించే మార్గాలను అందుబాటులోకి తేవడమే మా లక్ష్యం. సురక్షిత, నాణ్యమైన వ్యాక్సిన్లను అందుబాటు ధరల్లో తీసుకురావడానికే మా ఈ భాగస్వామ్యం' అని హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ప్రముఖ ఔషధ రంగ సంస్థ భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా అన్నారు.

30 కోట్ల నీరవ్ ఆస్తులు జప్తు

పీఎన్‌బీ కేసులో తాజాగా అటాచ్ చేసిన ఈడీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: నీరవ్ మోదీకి చెందిన మరో రూ.29.75 కోట్ల విలువైన ఆస్తుల్ని జప్తు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2 బిలియన్ డాలర్ల (డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి విలువలో దాదాపు రూ.17 వేల కోట్లు) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మేనమామ, రత్నాల వ్యాపారి మెహుల్ చోక్సీ సైతం కీలక నిందితుడే. ఇక ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ఇప్పటిదాకా దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల విలువైన నీరవ్ ఆస్తుల్ని అటాచ్ చేసింది. కాగా, తాజా జప్తులో బ్యాంక్ డిపాజిట్లు, భూమి, భవనాలున్నట్టు ఓ ప్రకటనలో ఈడీ పేర్కొన్నది. పీఎన్‌బీ మోసం నేపథ్యంలో నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు దేశం విడిచి పరారైపోగా.. నీరవ్ ఇప్పుడు బ్రిటన్ జైలులో ఉన్నాడు. అతని అప్పగింత కోసం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ విశ్వ ప్రయత్నాలనే చేస్తున్నది. ముంబైలోని బ్రాడీ హౌజ్ పీఎన్‌బీ శాఖ కేంద్రంగా ఈ కుంభకోణం జరిగింది. బ్యాంక్ ఉన్నతాధికారులతో కలిసి నకిలీ/మోసపూరిత ఎల్‌వోయూలతో నీరవ్, చోక్సీలు వేల కోట్ల రుణాలను పొందారు. ఇక ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటిదాకా రూ.1,052.42 కోట్ల సొమ్మును పీఎన్‌బీ, ఇతర బ్యాంకులకు అప్పజెప్పినట్టు ఈడీ వర్గాలు చెప్తున్నాయి.

త్వరలో ఎంఎస్ఎంఈ పాలసీ

జయేశ్ రంజన్



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): టెక్నాలజీని ఆధునీకరించడంతోపాటు ఉత్పత్తిని మరింత పెంచేందుకు దోహదపడే విధంగా నూతన ఎంఎస్ఎంఈ పాలసీని త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. సాంకేతికతను మెరుగుపర్చేందుకు ద్రవ్యపరమైన మద్దతునిచ్చే మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుందని సీఐఐ ఆధ్వర్యంలో డిఫెన్స్ మరియు స్పేస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మౌలిక సదుపాయాలు, ప్రతిభ, నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో రక్షణ, ఏరోస్పేస్ రంగంలో వృద్ధిని కొనసాగిస్తున్నదని వివరించారు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30PM

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పుర 11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45,11.15,2.25,4.35 7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.00,3.35,7.10,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.05,4.15,7.25 10.30,11.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.15,12.15,3.50,6.25 ,7.25,10.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.45,4.00,4.45, 7.25,10.30,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.25,1.05,3.40,7.15, 10.15,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.40,1.05,4.15,7.25, 10.30,11.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.25,1.15,4.05,7.40,11.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.40,1.15,4.05,7.20,10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.40,1.55,3.45,7.20,11.55
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.15,12.35,4.05,7.35,11.05
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 9.15,12.35,4.05,7.35,10.50
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 9.15,10.00,12.35,4.05,7.35

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.15,12.35,4.05,7.35,11.05
Cinépolis సుధ - శాలిబండ 9.30,12.50,4.20,7.50,11.20
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15 2.50,6.25,10.00,7.15,10.50
INOX జి.వి.కె - మదీనాగూడ 10.45,11.55,3.30,6.00 ,7.00,9.30,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.45,2.20,6.00,9.30,10.20
INOX సత్యనెక్లిస్ మాల్ - కవాడిగూడ 10.55,11.55,3.30,6.00 ,7.00,9.40,10.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.45,2.20,6.00,7.00,9.30
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.30,12.40,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,12.40,4.30,7.15,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 9.30,12.40,4.00,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.15
లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.30,3.00,6.30,10.00
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.15,12.15,1.30,3.30,4.45 6.45,8.00,10.00,11.15
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 9.00,12.30,4.00,7.15,10.30
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,12.30,7.00PM

MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.30,10.45
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.05,1.10,4.25,7.40,10.40
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,4.00,7.25,10.50
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15,1.35,4.00,7.20,10.50
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.20,1.40,4.15,7.35,10.50
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.05,12.45,4.00,7.15,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.35,11.35,1.10,4.00, 6.45,7.00,10.25
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.45,12.55,4.15,7.30,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 12.30,3.50,7.20,10.05
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.50,2.15,6.00,9.30
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.00,7.20,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,12.00,1.15,4.35 7.40,7.55,10.40,11.15
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.30,6.00,9.30
జెపి ఎ/సి - చందానగర్ 9.45,1.20,4.30,7.30,10.45

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
సాయిరంగ - మియాపూర్ 2.00,9.00PM
BR హైటెక్ - మాదాపూర్ 6.00,9.00PM

సాయిపూజ - సూరారం 11.00,2.30,6.00,9.30
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.30
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
జగదాంబ - ఘట్‌కేసర్ 2.00,9.00PM
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00